అడల్ట్స్ ఓన్లీ కథ

# అందం

పెన్మెత్స శ్రీకాంత్ రాజు

''విజయవాడ నుండి వైజాగ్ వెళ్లు రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ మరి కొద్ది సేపట్లో మూడో నంబరు ప్లాట్‌ఫాం నుండి బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నది''

ఎనౌన్స్‌మెంట్ విని ''త్వరగా వచ్చేయి'' తార చేతిని మృదువుగా నొక్కి వదిలి అన్నాడు వినయ్.

ఆమె తలూపింది.

ట్రయిను కదిలింది.

చాలా హుందాగా స్టయిల్‌గా చేతిని ఊపుతున్న అతన్ని చూస్తూ 'ఎంత అందగాడీయన' గర్వంగా అనుకుంది తార.

ఐదూ ఆరంగుళాల పొడవుతో... పచ్చని మేని ఛాయతో చాలా అందంగా ఉంటుంది తార! అందంగా ఉండడమే కాదు అందాన్ని ఆరాధిస్తుంది, గౌరవిస్తుంది. అంతే కాక అందవికారాన్ని అసహ్యించుకుంటుంది కూడా.

దాదాపు ముప్పయ్‌మంది పెళ్ళికొడుకుల ఫోటోలు ఇస్తే తార వినయ్‌ని సెలెక్ట్ చేసుకుని తాళి కట్టించుకుంది అతడు అందగాడు కాబట్టే!

వినయ్ కంటే డబ్బున్న వాళ్ళని, గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళని నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.. కేవలం అందం తక్కువైన కారణంగా..

అందమే ఆనందమని.. అదే జీవితానికి మకరందమని మనసా వాచా నమ్ముతుంది తార!

ట్రయిను వేగం పుంజుకుంది.

భర్త కనిపిస్తున్నంతసేపు ఆమె చేయి కిటికీ బయటే చిరుగాలికి కంపించే కలువ పువ్వులా కదులుతూనే ఉంది. తర్వాత నాజూకైన ఆమె చేతి వ్రేళ్ళు కిటికీ ఊచకి చుట్టుకున్నాయి.

తల త్రిప్పి ఓసారి తన తోటి ప్రయాణికులను చూసింది. ట్రయిను రష్‌గానే ఉంది. సీట్లేవీ ఖాళీగా లేవు.

తార కూర్చున్న చోటుకి దగ్గరగా 'ఒకతను' నిలబడి ఉన్నాడు. పొట్టిగా, నల్లగా, బాగా లావుగా ఉన్నాడు. నీగ్రోలా బండ పెదాలు!

వయసు ముప్పయ్‌లోపే ఉంటుంది. కానీ బట్టబుర్రతో చొక్కాలోంచి పొడుచుకొచ్చినట్టున్న బాన పొట్టతో వయసుకు మించి పెద్దగా కనిపిస్తున్నాడు. 'అతను' కిటికీ వైపే చూస్తున్నాడు. తార 'అతని'వైపు చూసే సరికి ఏదో చెప్పబోయాడు. కానీ తార పెదాలను స్టయిల్‌గా సాగేసి వదిలి... నిర్లక్ష్యంగా తల త్రిప్పుకుని కిటికీలోంచి బయటికి చూడసాగింది.

'వాడి అవతారానికి నాతో మాటలా? ఛీ.. ఛీ..' అనుకుంది తార.

క్రికెట్ మైదానంలా ఉన్న 'అతని' బట్టతల గుర్తొచ్చి... 'జుట్టు ఊడకుండా... డాక్టరు పర్యవేక్షణలో విటమిన్స్, ఫ్రూట్స్‌లాంటివి తీసుకుంటూ జాగ్రత్తపడాలి! ఒకసారి ఊడేక.. వెంట్రుకలు పట్టుకుని ఏడిస్తే ఏం లాభం...' అనుకుంటూ నవ్వుకుంది తార.

'అతను' నిలబడటానికి ఇబ్బంది ఫీలవుతూ అనీజీగా కదులుతున్నాడు. జేబులోంచి వేరుశనక్కాయలున్న పొట్లం తీసుకుని నెమరేయసాగాడు.


తారకి మంచి ఎంటర్‌టైన్‌మెంట్ దొరికింది.

తన ప్రక్కన ఉన్న సూట్‌కేస్ మీద మోచేయి ఆన్చి చేతిని బుగ్గకు చేర్చుకుని గున్న ఏనుగులా ఉన్న 'అతను' నిలబడ్డానికి పడుతున్న ఇబ్బందిని మేకలా నెమరేస్తున్న తీరును ఓరకంట గమనించి మనసులోనే నవ్వుకుంది తార.

'ఏది పడితే అది తిని, తాగేస్తే ఒళ్ళంతా కొవ్వుచేరి లారీ టైరులా తయారవక ఏమవుతుంది? మన శరీరానికి ఎన్ని కేలరీలు అవసరం.. ఎన్ని కేలరీలు ఏ పదార్థాల ద్వారా లభిస్తాయో లెక్క చూసుకుని తీసుకోవాలి' లావుగా ఉన్న 'అతన్ని' తలుచుకుని పిడికిట్లో ఉన్న తన నాజూకు నడుముని తలవంచి చూసుకుంది తార!

పలుచని చీరలోంచి ఆమె పల్చని పొట్ట! ఆ పైన పవిట చాటున దాగిన పూర్ణకలశాలు! మేఘం క్రమ్మిని కొండల్లాంటి వాటిని చూడగానే అప్రయత్నంగా ఆమెకి కొన్ని నెలల క్రితం జరిగిన సంగతులు గుర్తొచ్చేయి.

★ ★ ★



మర్నాడు బ్రేక్‌ఫాస్ట్‌కి ఏం తీసుకోవాలో, లంచ్‌లో ఉండవలసిన ఐటమ్స్ ఏమిటో.. డిన్నర్‌లో వండాల్సినవేమిటో కేలరీలు లెక్కకట్టి ఈరోజే నిర్ణయించుకుంటుంది తార!

ఆ రోజు ఉదయం.. వెజిటబుల్ సలాడ్‌పై నిమ్మరసం పిండుతున్న తారను వెనుక నుండి వాటేసుకున్నాడు వినయ్. వేడినీళ్ళతో స్నానించిన అతని దేహం.. వెచ్చగా, బలంగా, నిలువెల్లా ఆమెని తాకుతోంది. ఆమె చెవి తమ్మె అతని మునిపంటికి చిక్కి మెల్లగా నలుగుతోంది.

''పనిమనిషి చూస్తుంది..''

''చూడకపోతే పర్వాలేదా?!''

''లేదనుకుంటాను'' కొంటెగా అన్నాడు వినయ్.

తారకి తన వీపుకి ఏదో తగులుతున్నట్టనిపించి చటుక్కున వెనుదిరిగింది.

అతని వంటిమీద టవల్ మాత్రమే ఉంది. నడుమును చుట్టుకున్న ఆ టవల్ పై భాగం కొంచెం పెరిగి ముందుకు, క్రిందకు జారి పరిపూర్ణం కాని చిరుబొజ్జ దర్శనమిచ్చింది.

''అయ్యబాబోయ్.. మీకు పొట్ట వచ్చేస్తోంది'' అంది తార కంగారుగా.

''నువ్వు అప్పుడే వద్దన్నావుగా... అందుకే నేను పెంచుతున్నారు'' తన చిరుబొజ్జను తడుముకుంటూ అన్నాడు వినయ్.

''అదేం కుదరదు. మీరు ఈ రోజు నుండే ఎక్సర్‌సైజ్ చెయ్యాల్సిందే. స్వీట్లకి దూరంగా ఉండాల్సిందే. ఆ పొట్టని కరిగించాల్సిందే'' అల్టిమేటం జారీ చేసింది.

''అమ్మో.. నా వల్ల కాదు'' అతని చేతివేళ్ళు.. ఆమె నడుము మడతలని సర్దుతున్నాయి.

''అవుతుంది'' నవ్వింది తార!

ఆ నవ్వుకు అర్థం ఆ రాత్రి తెల్సింది అతనికి.

★ ★ ★

అలవాటైన పని కాబట్టి అలవోకగా అరటిపండు తొక్క ఒలిచినంత తేలిగ్గా.. అతను ఆమె అంబరాలను తొలగిస్తుంటే అలవాటైన సిగ్గుతో ప్రతిరోజూలానే ఆమె ఇబ్బంది పడసాగింది.

అతని చేతులు ఆ ఆఖరి అచ్ఛాదనని తొలగించడానికి ఆమె మెడక్రిందకి కదిలాయి.

''ఉహూ.. వద్దు...'' చాలా స్పష్టంగా అంది తార!

''ఏం?'' విస్మయంగా అడిగాడు వినయ్.

చీరని వంటికి చుట్టుకుని దిండు క్రిందున్న టేపు తీసింది తార.

''లేవండి'' అతను మోకాళ్ళ మీద నిలబడ్డాడు.

అతని ఒంటి మీద షర్టులేదు. లుంగీ మాత్రమే ఉంది.

టేపు అతని నడుము చుట్టూ త్రిప్పి బొడ్డు దగ్గరకి తీసుకొచ్చి అంది..

''ముప్పయ్ మూడంగుళాలు''

''ఏమిటి?''

''మీ నడుము చుట్టు కొలత''

''అయితే?''

''ముప్పయ్ ఒకటి దాటకూడదు''

''దాటితే..''


''కొన్నింటిని వదులుకోవాల్సి వస్తుంది'' ఖచ్చితంగా చెప్పింది తార!

అతనికి అర్థం అయింది. కోపం వచ్చింది. తార పట్టుదల సంగతి కూడా తెల్సు. ఉక్రోషంతో అటు తిరిగిపడుకున్నాడు.

పది నిమిషాలు ఫ్యాను గాలి చప్పుడు తప్ప

## కొత్త కాంబినేషన్!

టాలీవుడ్‌కి గుడ్‌బై చెప్పేసి బాలీవుడ్‌కి ఇలియానా షిఫ్ట్ కాబోతోందని కొంత కాలంగా వినిపిస్తున్న వార్తల నేపథ్యంలో తాజా సమాచారం ఏంటంటే- తరుణ్ సరసన ఇలియానా నటించబోతోంది అని. 'నువ్వే కావాలి' లాంటి బంపర్ హిట్ తీసిన విజయభాస్కర్ దర్శకత్వంలో తరుణ్ హీరోగా నిర్మాణం కానున్న కొత్త చిత్రంలో కథానాయికగా ఇలియానాని ప్రయత్నిస్తున్నారనీ, ఆమె గనక గ్రీన్ సిగ్నల్ ఇస్తే వెంటనే ఈ సినిమా ప్రారంభం అవుతుందనీ సినీ జనాలు చెబుతున్నారు. మరి ఇలియానా ఆలోచన ఎలా వుందో!



అంతా నిశ్శబ్దం.

సడెన్‌గా ఇటు తిరిగి.. ఆమె నడుము మీద చెయ్యేసి దగ్గరకు లాక్కున్నాడు వినయ్.

''ఏమిటిది?'' ఉలిక్కిపడి అంది తార.

''దీనికి పర్మిషనుందిగా''

తార నవ్వింది.

మొదటిసారిగా.. ఉప్పులేని పప్పు తిన్నట్టనిపించింది వినయ్‌కి!

మర్నాటి నుండి అతని షెడ్యూల్ మారిపోయింది. ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటలవరకు జాగింగ్, యోగాసనాలు, అబ్డామినల్ ఎక్సర్‌సైజులు.. రాగి మాల్ట్, వెజిటెబుల్ సలాడ్‌లతో మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్.. నూనె లేని పుల్కాలతో మధ్యాహ్నం లంచ్... ఫ్రూట్స్, వెజిటెబుల్స్‌తో డిన్నర్.. ప్రతి రోజూ రాత్రి నడుము చుట్టుకొలత చూసుకోవడం... కాసేపు తారని బతిమిలాడటం.. ఆమె ససేమిరా అన్నాక ఏదో ముక్తసరిగా ఆ పని ముగించడం...

మూడు నెలల తర్వాత..

ఓ రాత్రి..

అతని నడుము చుట్టుకొలత

ముప్పయ్ ఒక్క అంగుళాలను చేరింది.

''యాహూ..'' అరిచేడు వినయ్ ఆనందం పట్టలేక అనుమానం తీరని తార.. టేపేతో మళ్ళీ తనోసారి కొలిచింది. అనుమానం లేదు.. అతని నడుము చుట్టుకొలత ముప్పయ్ ఒక్క అంగుళాలే!

గర్వంగా తార వైపు చూసాడు వినయ్.

''కంగ్రాట్స్..'' అంది తార.

మరుక్షణం ఆమె వక్షస్థలాన్ని చుట్టి ఉన్న వస్త్రాలన్నీ పీలికలై ఆమె నుండి వేరయ్యాయి.

అతనిలోని ఆ ఆతృతకి ఆమె ఆశ్చర్యపోయింది.


★ ★ ★

తనలో తనే నవ్వుకుంది తార ఆనాటి సంఘటనలు గుర్తొచ్చి.

ట్రయిను ఏలూరు దాటింది.

'అతను' కొంచెం ఒంగి.. కిటికీలోంచి చూస్తూ ''ఏ ఊరు?'' తనలో తనే అనుకున్నట్టుగా అన్నాడు.

'అతని' బుగ్గలు పెద్ద పంపర పనసకాయల్లా వేలాడుతున్నాయి. ముఖమంతా ప్రాకినట్టున్న ముక్కు! తార చటుక్కున ముఖం కిటికీ వైపు తిప్పేసుకుంది.




''ఏలూరు దాటింది'' ఎవరో అన్నారు.

'అతని మీసాల మధ్య, ముక్కు క్రింద అంగుళం మేర వెంట్రుకలు లేవు. అలాంటివాళ్ళు మీసాలు పెంచకుండా షేవ్ చేసుకుంటేనే బెటర్' అనుకుంది తార. ఆమెకి తుమ్మెద రెక్కల్లాంటి అందమైన వినయ్ మీసాలు గుర్తొచ్చేయి.

ఓసారి అతను షేవింగ్ చేసుకుంటుంటే మీసాలు కొంచెం తెగిపోవటంతో మొత్తం షేవ్ చేసుకుని బాత్‌రూంలోంచి బయటకు వచ్చాడు వినయ్.

అపరిచితుడిలా వింత మనిషిలా యాసగా కనిపించాడు తార కళ్ళకి! ''మీసం పోతే మాసానికి వచ్చేస్తుంది'' వినయ్ కన్విన్స్ చెయ్యబోయాడు.

''అయితే మాసం తర్వాత వస్తా. మీ అవతారం చూళ్ళేను'' అంటూ పుట్టింటికి బయల్దేరింది తార.

వాళ్ళు పెళ్లయిన మూడేళ్ళల్లో ఇలాంటి సంగతులెన్నో!

ట్రయిను చాలా వేగంగా వెళుతోంది.

కంపార్టుమెంట్లన్నీ లయబద్ధంగా ఆ వేగానికి తాళం వేస్తున్నట్టు ఊగుతున్నాయి.

ట్రయిను తాడేపల్లిగూడెం చేరువవుతోంది.

తామరతుండులాంటి తార నాజూకు చేతివేళ్ళు కిటికీ ఊచని అల్లుకుని ఉన్నాయి. సూర్యరశ్మిలో ఆమె కరకమలం బంగారు కమలంలా ముద్దుముచ్చటగా ఉంది. ఆమె పెట్టుకున్న డైమండ్ ఉంగరం ఆమె చేత్తో పోటీపడుతున్నట్టు మెరుస్తోంది.

ఇంతలో ఏదో ట్రయిను విజయవాడ వైపు


ఆయుర్వేద రంగానికే తలమానికం డా॥ రావూస్ హెర్బల్ ఫార్మా వారి
కేశాల అన్ని సమస్యలకు విశిష్టమైన ఉత్పత్తులు

కేశాలకు ఇన్సూరెన్సా ! మరింకేం కావాలి ?

ఆయుర్వేద విశిష్ట వన మూలికలతో శాస్త్రీయ పద్ధతిలో కొబ్బరినూనెతో మేళవించి, అందరికీ సరిపడే విధముగా రూపొందించబడిన ఆయుర్వేద తలనూనె. ఏ రకమైన దుష్ఫలితాలు కలిగించదు.

డా॥ రావూస్
కేశోవిన్
ఆయుర్వేదిక్ హెర్బల్ హెయిర్ టానిక్

★ చుండ్రు, జుట్టు రాలుట, తెల్లబడుట మరియు తలను చల్లబరచుటయే కాక తరచుగా వచ్చే తలనొప్పులను నివారించుటలో సహాయపడును.
★ నల్లని ఒత్తైన శిరోజాల ఎదుగుదలతో...
★ ఆనందమయ జీవనాన్ని ఆస్వాదించగలరు.

కేశోవిన్ తోడుంటే - ప్రతి హృదయం నిశ్చింతే...



KESHOVIN KOOL KOOL
తక్షణమే చల్లదనాన్ని కలుగచేస్తుంది

KESHOVIN-A Oil
పేను కొరుకుడు సమస్యను అరికట్టును.

KESHOVIN-L Oil
పేల నివారణకు క్షేమమైన, దుర్గుణాలు లేని దివ్యమైన ఆయుర్వేద తైలం

KESHOVIN Capsules
వెంట్రుక మొదళ్ళను ఉత్తేజపరుస్తూ ఒత్తయిన కురుల ఎదుగుదలకుతోడ్పడును.

DAN-F Oil
చుండ్రు సమస్య నివారణలో ఏ దుష్ఫలితాలను కలిగించక సత్వర ఫలితమివ్వడమే కాక తలమీద పుండ్లను మాన్పివేయును.

వివరాలకు సంప్రదించండి : 9989182777, 0866-6532116
DR. RAO'S HERBAL PHARMA Pvt. Ltd.

Founder Chairman: Brihatrayeeratna,
Late. Dr. NAMBURI HANUMANTHA RAO, L.I.M.
Production Superviser Dr.N.SYAMALA RAO, Specialist for all chronic diseases
Ph : 0866-2576004, Cell: 98494 74065

Technical Director : Dr. N.B. VENU GOPALA RAO M.D. Ayurveda
Speciality in Diabetic Foot Ulcer, CHYAVANA AYURVEDIC CENTRE,
Dornakal Rd, VIJAYAWADA-2. Cell : 9392113356.

వెళ్ళు.. గట్టిగా హారన్ వేసింది.

'టప్..' మన్న చప్పుడు.. వెనువెంటనే ఓ ఆర్త నాదం!

ఒక్క-క్షణం అంతా అయోమయం!

కిటికీకి ఉండే ఇనుప షట్టర్ బలంగా పడటంతో తార చెయ్యి సగభాగం కిటికీ అటువైపు ఉండిపోయింది.

విపరీతమైన నొప్పితో తార కళ్ళు జలపాతాలయ్యాయి.

'అతను' వెంటనే రియాక్టయి షట్టర్‌ని పైకి లేపి బోల్ట్ పెట్టేడు. షట్టర్ పడిన భాగంలో నీలంగా బ్లడ్‌క్లాట్ అయింది. చూస్తుండగానే చెయ్యి చాలా లావుగా వాచిపోయింది. భరించలేని బాధ. అసలు చెయ్యి తెగి అటువైపు పడిపోయిందేమో అనుకుంది తార.

ఎదురుగా కూర్చుని పేపరు చదువుతున్న పెద్ద మనిషి ఓ సారి ఇటువైపు చూసి.. మళ్ళీ పేపరు చదవటంలో నిమగ్నమయ్యాడు.

''పిల్లలు కూర్చుంటారు. కిటికీ ప్రక్క చోటిమ్మంటే ఇవ్వనందిగా.. బాగా అయింది'' తార ప్రక్కన కూర్చున్నావిడ తన భర్తతో అంటోంది చిన్నగా!

''ఎక్కిన దగ్గర్నుండి పరధ్యానమే! కిటికీ ప్రక్క చోటుకోసం పడిచావటమే కాని.. కనీసం బోల్టు సరిగా ఉందో లేదో చూసుకోనక్కర్లేదా?'' ఓ నడి వయసావిడ ఉవాచ!

పుండుమీద కారం చల్లినట్టనిపించింది తారకు.

ఈలోపు 'అతను' తన కర్ఛీఫ్‌ను నీళ్ళల్లో తడిపి తెచ్చి తార చెయ్యి చుట్టూ చుట్టేడు.

''ఎక్కడికి వెళ్ళాలి?'' అడిగేడు.

''వైజాగ్..''

''నేను విజయవాడలో ట్రయిను బయల్దేరినపుడు బోల్ట్ లేకపోవడం చూసాను. మీతో చెప్పాలనుకున్నాను..''

అంత బాధలోనూ తారకి గిల్టీగా అనిపించింది. 'అతను' ఏదో చెప్పబోతే తలత్రిప్పుకున్న సంగతి గుర్తొచ్చి..

''వైజాగ్ చేరడానికి ఇంకా నాల్గుగంటలు పడుతుంది.. అంతసేపు బాధని ఓర్చుకోగలరా?''

తార 'అతని'వేపు చూసింది.

'అతని' ముఖం అభావంగా ఉంది.

తల అడ్డంగా ఊపింది తార.

''ఐతే నిడదవోలులో దిగేద్దాం. మీకు ఏదైనా పెయిన్‌కిల్లర్ ఇంజక్షన్ తీసుకున్నాక తర్వాతి ట్రయిన్‌లో ప్రయాణం కంటిన్యూ చేద్దాం''

బాధని పళ్ళ బిగువున భరిస్తున్న తార.. అంగీకార సూచకంగా తలూపింది. నిడదవోలులో రైలు ఆగింది.

'అతని'కి లగేజ్ ఏం లేదు. తార సూట్‌కేస్ చేత్తో పట్టుకుని ఆమె బ్యాగ్‌ని భుజానికి వేసుకుని 'అతను' దిగాడు. ఆమె అనుసరించింది.

తార ఒకలాంటి అయోమయంలో ఉంది. భరించలేని బాధ ఆమె మెదడును ఆలోచించనివ్వటం లేదు. 'అతను' చూపిస్తున్న శ్రద్ధ.. ఆమెని 'అతని' మాట ప్రకారం నడుచుకునేలా చేస్తోంది.

మామూలు పరిస్థితుల్లో అయితే తార ఛస్తే ఓ పరాయి మగాడి వెంట అలా వెళ్ళదు.

రైల్వే స్టేషను దగ్గరలో ఉన్న ఓ హాస్పిటల్‌కు వెళ్ళారిద్దరూ. ఎక్స్‌రే తీసి ఎముక సన్నగా చిట్లిందని చెప్పి, చేతికి కట్టువేసి... పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ చేసి మందులు రాసి ఇచ్చాడు డాక్టరు.

రెండు గంటల తర్వాత ఇద్దరూ మరో ట్రయినులో బయల్దేరారు.

రాజమండ్రి స్టేషను రాబోతుండగా 'అతను' అన్నాడు.. ''మీ హాస్పిటల్ బిల్లు నాలుగు వందల అరవై అయింది''

''సారీ..'' ఆ సంగతి మర్చి పోయినం ద ు కు సిగ్గు ప



డుతూ ఒక చేత్తోనే పర్స్ ఓపెన్ చేసి అతనికి ఐదు వందల నోటు ఇచ్చింది.

'అతను' నలభై రూపాయలు తిరిగి ఇచ్చాడు.

''ఉంచండి... పర్వాలేదు'' అనబోయి.. 'అతని' ముఖం చూసి మాట్లాడకుండా తీసుకుని పర్స్‌లో పెట్టుకుంది.

''నేను రాజమండ్రిలో దిగాలి. నొప్పి

## హాలీవుడ్ నగ్మా!

**బాలీవుడ్ భామలు ఐశ్వర్యారాయ్, మల్లికా షెరావత్ లాంటి వాళ్లంతా ఇంగ్లీష్ సినిమాల్లో నటిస్తుంటే నేనెందుకు నటించకూడదు అనుకుందేమో- ప్రస్తుతం భోజ్‌పురి సినిమాలతో బిజీగా వున్న నగ్మా త్వరలోనే హాలీవుడ్ తెరకి పరిచయం కాబోతోందిట. చిన్నా చితకా పాత్ర కూడా కాదుట, చాలా ప్రాధాన్యం గల పాత్రే నగ్మా పోషిస్తోందిట. మొత్తానికి నగ్మా కూడా ఇంటర్నేషనల్ స్టార్ అవుతుందన్నమాట.**

తగ్గిందా?'' అడిగేడు 'అతను' చాలా క్యాజువల్‌గా.

''తగ్గింది! మీకెలా థాంక్స్ చెప్పాలో...''

''సినిమా డైలాగులంటే నాకు ఇష్టం ఉండదు'' తేలేసినట్టు చెప్పి కిటికీలోంచి చూడసాగేడు.

'అతన్నే' చూస్తోంది తార.

ఆమెకిప్పుడో కొత్త విషయం తెలిసింది.. సాటి మనుషుల సమస్యలకు స్పందించే అందమైన మనసు అతికొద్దిమందికే ఉంటుందని.. అది అందమైన శరీరానికంటే ఎంతో గొప్పదని!

రాజమండ్రి స్టేషనులో ట్రయిను ఆగింది.

'అతను' లేచి నిలబడి ''ఉంటాను'' అన్నాడు.

తారకి గొంతులో ఏదో అడ్డం పడ్డ ఫీలింగ్... కనులలో సన్నటి నీటి పొర...

అవేమీ పట్టించుకోనట్టు 'అతను' అభావంగా వెనుదిరిగాడు. ఏ భావంలేని 'అతని' ముఖం తారకి భువనైక సుందరంగా అనిపించింది.

ఎందుకంటే ఇప్పుడు తార చూస్తున్నది అతని శరీరాన్ని కాదు.. మనసుని!

ట్రయిను కూతేసి కదిలింది.

☆